# నిరపరాధ పరిశోధన

★

"అగ్నివీణ"

ఒకానొక దేశంలో, ఒకానొక కాలంలో ఒకానొక ప్రభుత్వం ఆరితేరిన సైంటిస్టుల్ని ఆహ్వానించి ఒక కొత్త యంత్రాన్ని కనిపెట్టించింది. ఆ యంత్రాన్ని నగర మధ్యంలో స్థాపించింది. ఏ పౌరునికే అదృష్టం వున్నదో ఆయంత్రం తెలియజేస్తుందని ప్రకటించింది.

యంత్రం నోట్లో బేడ బిళ్ళ వేస్తే, ఒకముక్క బైటికి వస్తుంది. వెనుక పక్క సినిమాతార చిత్రమూ, ముందు ప్రక్క అదృష్ట దురదృష్టాలు తెలిపే వాక్యమూ వ్రాసి వుంటాయి.

యంత్రంస్థాపించిన ఉదయాన్నే జనం యంత్రం చుట్టూ గుంపులు గుంపులుగా మూగారు. ఆశతో త్రోపుళ్లాడుతున్నారు. కాని, ఆ సమూహంలో సాదా బట్టలు కట్టుకుని అనేకమంది ఎందుకో తారాడుతున్నారు.

మొట్ట మొదట ఒక ఉన్నతోద్యోగి, బలగం వున్నవాడు గనుక, చేతి కర్ర ఆడించుకుంటూ ముందుకు వచ్చాడు. బేడా బిళ్ళ వేసి ఆదుర్దాగా మీట నొక్కాడు. వెంటనే టికేట్ ముక్క ఒకటిరాలింది. దానిమీద "పర్మిట్" అని వ్రాసి వుంది. ఆయన తన గుట్టు బట్టబయలౌతుందని గాభరాగా టికెట్టు జేబులో వేసుకుని చర చర వెళ్లిపోయాడు.

ఇంకొకాయన గాంధీ టోపి పెట్టుకుని ఖద్దరు కండువా వల్లెవాటుసవరించుకుంటూహుందాగా ముందుకు వచ్చి యంత్రాన్ని ఆజ్ఞాపించినట్లు చూస్తూ బేడా వేశాడు. టికెట్టు చూసి నిండుగా 'హు!' అంటూ వెళ్లిపోయాడు. దాని మీదకూడా "పర్మిట్"అని వుంది.

తర్వాత కొత్తగా మెరుస్తున్న కారులోంచి దిగి ఒక వర్తకుడు సేలం అంచుకండువా సవరించుకుంటూ వచ్చి బేడా వేశాడు. అతనికి ఆశ్చర్యం వెయ్యలేదు.

(మిగతా 68 వ పేజీలో)

* వచ్చే సంచికలో *

ప్రఖ్యాత చెక్ రచయిత జూలియస్ ఫ్యూజిక్ జైలులో రహస్యంగా వ్రాసి బైటికి పంపిన ప్రసిద్ధ గ్రంథం "Notes from the Gaollws" వచ్చే సంచికనుంచీ సీరియల్ గా ప్రకటించబడుతుంది.

17. వ పేజీ తరువాయి

★ ప్రసిద్ధ భారతీయ రచయితలు డాక్టరు ముల్క్ రాజ్ ఆనంద్, క్వాజా అహ్మద్ అబ్బాస్ లు రష్యా వెళ్ళటానికి బొంబాయి ప్రభుత్వం అనుమతి నిరాకరించింది.

★ షేక్ అబ్దుల్లా సంయుక్తరాజ్యసమితి సమావేశంలో కాశ్మీర్ సమస్యనుగూర్చి సింహగర్జనచేసి తిరిగి వచ్చిన వెంటనే ఢిల్లీ రేడియో అధికారులు ఉపన్యాసం చెయ్యమని ఆహ్వానించి, పైగా, ఉపన్యాసం స్క్రూటినీకోసం ముందే పంపాలని నిబంధిస్తే, షేక్ అబ్దుల్లా ఆగ్రహించి, ఆహ్వానాన్ని నిరాకరించి కాశ్మీర్ వెళ్ళి తన స్వంతరేడియోలో స్వేచ్ఛగా మాట్లాడాడు.

## * బెర్నార్డ్ షా:

డాక్టరు

మహాశయా! వద్దనుకున్నా ఇక మీకు చెప్పకతప్పటం లేదు. మీరొకస్కాండ్రెల్ అని నానిశ్చితాభిప్రాయం.

ఆర్టిస్టు

ఏమిటి! హు, అర్థం లేదు. నేనుస్కాండ్రెల్ నుకాను బెర్నార్డ్ షాశిష్యుణ్ణి.

[ 18 వ పేజీ తరువాయి ]

"పర్మిట్" అని వ్రాసి వుంటే సంతోషంతో పెద్దగా "పర్మిట్, పర్మిట్" అని కేకలువేస్తూవెళ్ళాడు.

నాలుగో వ్యక్తి కూలీలాగున్నాడు. మెల్లగా, నిస్సత్తువగా, వచ్చి జేబులోవున్న ఒకేబేడా బిళ్ళతీసి నిమ్మళంగా అందులో విడిచాడు. సాదాబట్టలపెద్దమనుష్యులు తొంగి చూస్తున్నారు. టక్కున ఒక టికెట్ బైటపడింది. అతను ఆతురతగా తీసి చూస్తే "వారంట్!" అని వుంది. వెంటనే సాదా బట్టల మనుష్యులు "కమ్యూనిస్ట్! కమ్యూనిస్ట్!" అని కేకలు వేస్తూ కూలీ రెండురెక్కలూపట్టుకునినడిపించుకు పోయారు. జనం నిర్ఘాతంపోతున్నారుకాని, యంత్రంఎందుకు కనిపెట్టారోపాపంవాళ్లకేం తెల్సు?

## * గోర్కీ:

కంట్రాక్టరు

ఒకసోదరుడునిర్మిస్తాడు. మరొకసోదరుడు ధ్వంసం చేస్తాడు. నేను, కంట్రాక్టరునుగనుక రెండువిధాలా లాభం తీస్తాను.